మంగళవారం, తెలంగాణ
04 నవంబర్ 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## బాల కోటేశ్వర స్వామి దేవాలయంలో ఏకవార రుద్రాభిషేకం



**కోదాడ (నినాదం):** నడిగూడెం మండలం వల్లాపురం రెవిన్యూ పరిధిలోని జక్కపల్లి ,వల్లాపురం ,చనుపల్లి గ్రామ సరిహద్దుల్లో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఏక వార రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలోని పిరిమిడిలో రెండు గంటల పాటు మహా ధ్యానం కార్యక్రమం సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లను చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా దాతలుగా చనుపల్లి గ్రామానికి చెందిన నల్లా భూపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు వారి పెద్ద కుమారులు సుదర్శన్ రెడ్డి స్పందన దంపతులు, చిన్న కుమారులు మధుసూదన్ రెడ్డి మమత దంపతులు, వల్లాపురం గ్రామానికి చెందిన పళ్ళ నర్సిరెడ్డి కృష్ణ కుమారి దంపతులు వారి కుమారుడు ప్రేమ్ కుమార్ రెడ్డి శివాని దంపతులు, చిట్యాల వెంకటరామయ్య రామకృష్ణ దంపతులు, వారి కుమారులు కుమార్తె జస్వంత్ జహన్వి, వట్టికూటి లక్ష్మణ్ రమణ దంపతులు వారి కుమార్తె హిందూ ,కందగట్ల లాలయ్య భవాని దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ పల్లా మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు యేలేటి వేంకటేశ్వర రెడ్డి గురుస్వామి శోభన్ బాబు, సైదులు, రంగారెడ్డి తదితర స్వాములు పాల్గొన్నారు.

## దేవాలయ సందర్శనతో కార్యసిద్ధి లభిస్తుంది

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట గ్రామంలోని శ్రీ గణేశ, సుబ్రహ్మణ్యా సహిత మరకత ఉమా రామలింగేశ్వర దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఉమా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ సందర్శనతో కార్యసిద్ధి, చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. నీటితో అభిషేకం నిర్వహించినంత మాత్రాననే వరాలనిచ్చే దైవం ఉమా రామలింగేశ్వర స్వామి అని స్వామివారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్హెచ్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



**మహేశ్వరం, నవంబర్ 3(నినాదం):** లంబాడ హక్కుల పోరాట సమితి (ఎలెచ్పీఎస్) నూతన మండల కమిటీని మండల కేంద్రంలో ఎలెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సభావత్ దేవిలాల్ చౌహాన్ ప్రధానకార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, ఎలెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లస్కర్నాయక్, గిరిజన విద్యార్థి సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ము రళినాయక్, జిల్లా నాయకులు కొర్ర నూర్పాల్ నాయక్ ఆధ్వర్యం లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రామావత్ సాయికుమార్, ఉపాధ్యక్షులుగా గోపీ నాయక్, కృష్ణనాయక్, పూల్సింగ్ నాయక్, లక తీనాయక్, గౌరవ అధ్యక్షుడిగా నేనావత్ బాలునాయక్, భీమ్లానాయక్, ప్రధాన కార్యదర్శిగా సరి రాంనాయక్, కోశాధి కారులుగా జబ్బర్నా యక్, పవన్నాయక్, మండల ప్రచార కార్యదర్శులుగా ఏడుగురిని, ముఖ్యసలహాదారులుగా ఎని మిది మందిని, కార్యవర్గ సభ్యులుగా 14 మం దిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అగ్రహారంతండా మాజీ సర్పంచ్ ప్రశాంత్ నాయక్, రవి, రవికుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ అందజేత

### షూస్ లేకుండా నడిచే పాఠశాల పిల్లలను చూసి చలించిన సీఐ రాజ్ కుమార్ గౌడ్



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 03 (నినాదం):** పోలీస్‌లు లాఠీలకు పనిచెప్తూ దోషుల పట్ల కఠినంగా ఉండటమే కాదు.. పేదరికాన్ని చూసి చలించే హృదయాన్ని కలిగి ఉంటారని నిరూపించారు. మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్,మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం,సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు రోజు షూస్ లేకుండా కాలి పాదాలతో పాఠశాలకు వెళ్తున్నారని సమాచారం అందుకున్న మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ వెంటనే పాఠశాలకు చేరుకున్నారు. పేదరికంలో ఉన్న పిల్లలను చూసి చలించిన సీఐ సాబ్ 130 విద్యార్థులకు షూస్ తెప్పించి ఇచ్చి పిల్లల కళ్లలో ఆనందం చూశారు. పాఠశాలకు చేరుకొని పిల్లల పరిస్థితిని విని షూస్ వితరణ చేసిన సీఐ కి ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సీఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకుంటారని, కష్టపడి చదివే తత్వాన్ని అలవర్చుకున్న వారే ప్రభుత్వ పాఠశాలను ఎంచుకుంటారన్నారు. ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలంటే చిన్న తరగతి నుండే కష్టపడి చదవడం కాకుండా ఇష్టంగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిప్పర్ బస్సు ఢీ ఘటనతో ఉలిక్కిపడ్డ వికారాబాద్

### మిన్నంటిన అర్థనాదాలు







**వికారాబాద్, నవంబర్ 3(నినాదం):** సోమవారం చేవెళ్ళ మండలం మీర్జాగూడ సమీపంలో చోటు చేసుకున్న టిప్పర్, ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటనతో వికారాబాద్ జిల్లా ఉలిక్కి పాటుకు గురైయింది. ఈ ప్రమాదంలో జిల్లాకు సంబంధించిన వారు అధికంగా మృతి చెందండంతో జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో విషాదఛాయాలు అలుముకున్నాయి. ఉదయం తాండూర్ నుండి బస్సు హైదరాబాద్ వెళ్ళే బస్సు కావడంతో జిల్లాకు చెందిన వారు అధికంగా మృతి చెందారు. ఈ తరుణంలో కుటుంబసభ్యుల, బంధువుల అర్థనాదాలు మిన్నంటాయి. ఎక్కడ చూసిన ఇదే చర్చ కనిపించింది. యాలాల్ మండలం పెర్కంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు అక్క చెల్లెల్లు తనూష, సాయిప్రియ, నందినీల మృతి చెందతంతో గ్రామంలో విషాదం అలుముకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సంతానం హృదయ విధారకంగా మృతి చెందతంతో ఈ విషయాన్ని తలుచుకుంటూ గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తల్లీ తండ్రులు శోకం కట్టలు తెంచుకుంది. ఇదే నమండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప ఆయన భార్య లక్ష్మి లు బస్సు ప్రమాదంలో మృతి చెందారు. దింతో వారి కూతుళ్ళు భవాని, శివలీలలు అనాథాలు మారారు. రోడ్డు విస్తరణ పనులకు న్యాయపరమైన చిక్కులు తొలిగి పోయాయని త్వరలో పనులు ప్రారంభంకానున్నాయని రోడ్డు కష్టాలు తీరుతాయని భావించిన తరుణంలోని ఈ ఘటన చోటుచేసుకోవడంతో రోడ్డు నిర్మాణం చర్చనీయాంశమైయింది. గత ఐదుసంవత్సరాలనుండి రోడ్డు నిర్మాణానికి భారీ వృక్షాలను సజీవంగా తోలగించాలని కోర్టు లో కొందరు కోర్టును ఆశ్రయించడంతో రోడ్డు పనులకు అడ్డుగా మారింది. రోజు రోజుకు వాహనాల సంఖ్య పెరగటంతో రోడ్డు అందుకు అనుకూలంగా లేకపోవడం తరుచుగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికి జరగాల్సిన గోరాలు జరుగుతూనే ఉన్నాయి. ఇకనైనా రోడ్డు నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. రోడ్డు ప్రమాదం పట్ల రాష్ట్ర పతి ద్రౌపది మూర్ము, దేశ ప్రధాని నరేంద్రమోది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు, మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్, మంత్రులు, ప్రభుత్వ చిఫ్ విప్, ఎంపీ మాజీ మంత్రులు, చేవెళ్ళ తాండూర్, పరిగి, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే లు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా, మండల స్థాయి నాయకులు స్పందించి మృతులకు నివాళ్ళు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ శానుభూతిని తెలిపారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

- నిరసనగా ప్రైవేట్ కళాశాలలు మూసివేసిన యాజమాన్యాలు
- వెంటనే నిధులు విడుదల చేయాలని కళాశాలల రాష్ట్ర సంఘం డిమాండ్




**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం) :** ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర కళాశాలల అసోసియేషన్ సూచనల మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కళాశాలలు నవంబర్ 3 సోమవారం నుండి నిరవధిక బంద్ పాటించారు. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పలు ప్రైవేట్ కళాశాలలు కళాశాలలు మూసివేసి తరగతులు నిలిపివేశాయి. వాటిలో భాగ్యరధి డిగ్రీ కాలేజీ (చింతల్), రాయల్ డిగ్రీ కాలేజీ, క్యాపిటల్ డిగ్రీ కాలేజీ, వంటి విద్యాసంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలలకు సుమారు 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించలేదు. ప్రభుత్వం తక్షణం కనీసం 50% అంటే ?5,000 కోట్లు వెంటనే విడుదల చేయాలని, మిగిలిన 50% మొత్తాన్ని మార్చి 31, 2026లోపు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ కళాశాలకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరితే కళాశాలలపై విజిలెన్స్ తనిఖీలతో బెదిరించడం సరైన పద్ధతి కాదని కాలేజీ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని, వేలాది మంది ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్, భాగ్యరధి డిగ్రీ కళాశాల, రమేష్ బాబు, డైరెక్టర్, రాయల్ డిగ్రీ కళాశాల,కె. నవీన్ రాజ్, ప్రిన్సిపల్, భాగ్యరధి డిగ్రీ కళాశాల,కాలేజీల లెక్చరర్లు, నాన్–టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్ర విద్యా రంగ భవిష్యత్తును రక్షించాలని ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట (దుబ్బాక) నినాదం :** తోగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో లబ్ధిదారురాలు ప్రవళిక సురేష్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున గృహప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్లారెడ్డిపేట గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లును తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గృహప్రవేశంలో భాగంగా రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి నూతన ఇల్లును ప్రారంభించారు అనంతరం ప్రవళిక సురేష్ దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. మినహా లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు ప్రోత్సాహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందన్నారు. రూ.5 లక్షలతో నియోజకవర్గంలో 3,500 ఇండ్ల చొప్పున దశల వారీగా ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించిన పాపాన పోలేదని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తాజా మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్, దుబ్బాక నియోజకవర్గ కో–ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), తొగుట మాజీ ఎంపీపీ గంటా రేణుక రవీందర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య, గ్రామ అధ్యక్షులు చీకట్ల స్వామి, మాజీ ఎంపిటిసి కానుగంటి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి, కూచ మహిపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, రాంపూర్ రమేష్, కోమటిరెడ్డి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మెరాజ్ ఫాతిమాకు సత్కారం




**సిద్దిపేట నినాదం:** వృక్షశాస్త్రంలో పిహెచ్డి సాధించిన డాక్టర్ మెరాజ్ ఫాతిమాను మదీనా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బంగారు పతకంతో సత్కరించారు. తంజీమ్–ఉల్–మసాజిద్ గౌరవాధ్యక్షుడు శఎం.ఎ. అలీమ్ సర్వర్ కుమార్తె డాక్టర్ మెరాజ్ ఫాతిమా వృక్షశాస్త్రంలో తన అత్యుత్తమ డాక్టరల్ పరిశోధనకు గాను మదీనా ఎడ్యుకేషన్ సొసైటీ, హైదరాబాద్ ప్రాయోజకత్వంలో అందించే మదీనా బంగారు పతకంతో డాక్టర్ మెరాజ్ ఫాతిమాను సత్కరించారు. డాక్టర్ మెరాజ్ ఫాతిమా, హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి "క్యాన్సర్ వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక ప్రాధాన్యతతో లాండోల్టియా పంక్టాటా యొక్క ఫైటోకెమికల్, ఫార్మకోలాజికల్ స్క్రీనింగ్" అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుజాత మార్గదర్శకత్వంలో తన పిహెచ్డి పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో గత 14 సంవత్సరాలుగా వృక్షశాస్త్ర విభాగంలో ఫ్యాకల్టీ సభ్యురాలిగా సేవలందిస్తున్నారు. ఈ ప్రఖ్యాత గౌరవాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్ మెరాజ్ ఫాతిమా మాట్లాడుతూ ఇది నా జీవితంలో ఒక గొప్ప ఘట్టం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కృపతో పాటు నా కుటుంబం, స్నేహితులు, అధ్యాపకులు విద్యార్థుల మద్దతు నాకు ఎంతో బలాన్నిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ మెరాజ్ ఫాతిమా సాధించిన ఈ విశిష్ట విజయాన్ని సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు ఉత్సాహంగా జరుపుకున్నారు. వృక్షశాస్త్ర పరిశోధన రంగంలో ఆమె చేస్తున్న నిరంతర కృషికి, అలాగే ఈ అరుదైన గుర్తింపుకు డాక్టర్ మెరాజ్ ఫాతిమాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## శిశు విక్రయాలపై కఠినచర్యలు ఉంటాయి



**చింతపల్లి, నవంబర్ 3 (నినాదం):** శిశు విక్రయాలు జరిపిన వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని అంగన్వాడీ సూపర్వైజర్లు పార్వతి, సుగుణలు తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో సోమవారం ఎస్ ఓ. వాసవి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా దత్తత తీసుకున్న లేదా ఇచ్చినా గాని ప్రభుత్వం కఠిన చర్యలు విధిస్తుందని వివరించారు. ఎవరైనా దత్తత తీసుకోవాలనుకునేవారు ప్రభుత్వం అనుమతి తో అనగా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు. శిశు విక్రయాలు, బాల్య వివాహాలు జరిపిన వారిపై ప్రభుత్వము కఠినంగా శిక్షిస్తుందని చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా పందల విజయలక్ష్మి




**చింతపల్లి, నవంబర్ 3 (నినాదం):** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నూతన తాసిల్దారుగా పందల విజయలక్ష్మి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ తాసిల్దార్ కార్యాలయం నుంచి డిప్యూటేషన్ పై బాధ్యతలు స్వీకరించగా ఇక్కడ గతంలో పనిచేసిన తాసిల్దార్ రమాకాంత్ శర్మ డిప్యూటేషన్ పై చండూరు కార్యాలయానికి వెళ్ళినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా తాసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, అన్ని పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, తనకు సహకరించాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 3 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మందికి పైగా దుర్మరణం పాలైన ఘటనపై రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సంఘటన జరగడం బాధాకరమని అనేకమంది పేదలు బస్సుల్లో ప్రయాణిస్తారని టిప్పర్ ఢీకొనడం ద్వారా బస్సులో ప్రయాణిస్తున్న నిరుపేదలు చనిపోయారని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

### మండల పరిధిలో పాడైపోయిన

## రోడ్లు బాగు చేయాలి

### నిరహార దీక్ష చేపట్టనున్న బీజెవైఎం మండల అధ్యక్షుడు దగ్గుల శ్రీహరిగౌడ్



**వికారాబాద్, నవంబర్ 3(నినాదం):** నవాబుపేట మండల పరిధిలో దశాబ్ద కాలంగా మండలం నుండి అన్ని గ్రామాలకు వెళ్లాల్సిన రోడ్లు గుంతల మయంగా మారి నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారని బీజెవైఎం మండల అధ్యక్షుడు దగ్గుల శ్రీహరి గౌడ్ సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రోడ్ల కోసం పాదయాత్రలు, ధర్నాలు,చేసిన ఏ లాంటి ఫలితం లేదని అన్నారు. రాష్ట్ర ప్రజలు బీ ఆర్ ఎస్ పార్టీని వద్దని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి 22 నెలలు గడుస్తున్న రోడ్ల పరిస్థితి ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న ఛందంగా ఉన్నదని అన్నారు. బీ ఆర్ ఎస్ కాంగ్రెస్, పార్టీల ప్రభుత్వాల ఆయాం లో మండలం ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని దుయ్యబట్టారు. ఈ రోడ్ల దుస్థితి వల్ల మండల పరిధిలో వాహన దారులు నిత్యం నరకం చూస్తున్నారని ఆరోపించారు. రోడ్ల నిర్మాణం పై గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు ప్రకటనలకే పరిమితం కాగా, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రోడ్లను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రోడ్లు భాగు కోసం ఉద్యమం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల ఐదున బుధవారం రోజు నిరాహార దీక్ష చేయనున్నట్టు ఆయన తెలిపారు.

## బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపట్ల ఈశ్వర్ డిమాండ్

**సిద్దిపేట(నినాదం) :** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపట్ల ఈశ్వర్ హాజరై మాట్లాడుతూ మొన్న జిల్లాలో కురిసిన వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు బిజెపి కాంగ్రెస్ రెండు బీసీల వ్యతిరేక పార్టీలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి జిల్లా ఇన్చార్జులు డేగల వెంకటేశ్వర్ గజ్జల తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండనోళ్ల నరేష్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్ జిల్లా కార్యదర్శి జే రవీందర్ నాలుగు నియోజకవర్గ ఇన్చార్జిలు పంగబాబు మేధోజు మహేష్ మోతె నర్సింలు అసెంబ్లీ అధ్యక్షులు కొండపలకల సంపత్ పోతారం రాజు కొమ్ము చంద్రం వెల్పుల రాజు నాయకులు కిరణ్ బండ నర్సింలు స్వామి కనక ప్రసాద్ స్వామి బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.



